## తిరుచిపై రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామి

తిరుచానూరు, మే 27 ప్రభాతవార్త



తిరుచానూరు పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామి వారు తిరిచ్చిపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. స్వామివారి జన్మ నక్షత్రం రోహిణి సందర్భంగా మంగళవారం ఉదయం సుప్రభాతంతో మేలుకొలుపు అర్చనలు నిర్వహించారు. సాయంత్రం వాహనం మండపం వద్ద స్వామి అమ్మవార్లను సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామి అమ్మవార్లు తిరుమాడ వీధులలో వివరిస్తూ భక్తులను కటాక్షించారు. పెద్ద సంఖ్యలో స్థానికులు భక్తులు కొబ్బరికాయలు కర్పూరాలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవరాజులు, ఇంచార్జ్ సూపరిండెండెంట్ ప్రసాద్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, ఏవిఎస్ఓ సతీష్ పాల్గొన్నారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త





## కరెన్సీనోట్ల అలంకరణలో గంగమ్మ!

తిరుపతి,మే 27ప్రభాతవార్త:



తాతయ్యగుంట గంగమ్మను మంగళవారం కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. గంగమ్మజాతర ముగిసిన రెండోమంగళవారం ఆలయంలోపల పూర్తిగా కరెన్సీ నోట్లతో మాలలుగా తయారుచేసి ప్రత్యేకంగా అలంకరించారు.

## యోగాతో శ్వాస. శక్తి, ప్రశాంతత

### -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



కాణిపాకంలో యోగాంధ్ర కార్యక్రమంలో యోగాసనాలు వేస్తున్న జిల్లా కలెక్టర్

కాణిపాకం, మే 27 ప్రభాతవార్త:

యోగా ద్వారా శ్వాస, శక్తి, ప్రశాంతత, శక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. మంగళవారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విఘ్ననాయకుడైన గణనాధుని చెంత యోగాంధ్ర కార్యక్రమంను నిర్వహించారు. ఈమేరకు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆలయ మాడా వీధుల్లో కాణిపాకం పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఫ్రీ యోగా కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శ్వాస, శక్తి, ప్రశాంతత అవసరమన్నారు. యోగా చేస్తే శ్వాస, శక్తి, ప్రశాంతత పెరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ రోజూ యోగా చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో ఒత్తిడికి గురవుతారని, ఒత్తిడి నుండి విముక్తి పొందాలంటే యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలకు యోగాపై పూర్తి అవగాహన కలిగించి అందరూ ప్రతి రోజూ యోగా చేసుకునే విధంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాలో నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమంను నిర్వహిచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మొట్టమొదటిగా కాణిపాకం ఆలయం వద్ద యోగాంధ్ర కార్యక్రమంను నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే జిల్ల కేంద్రం చిత్తూరు, పులిగుండు, బోయకొండ, కుప్పం ప్రాంతాల్లో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంకు ముందు కలెక్టర్ ఆలయ ఈఓ పెంచల కిషోర్‌తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి యోగాసనాలకు సంభందించి బ్రోచర్‌ను విడుదల చేశారు. అనంతరం యోగా గురువు చెప్పిన మేరకు యోగాసనాలను వేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, పర్యాటక శాఖ ఆర్‌డి రమణ ప్రసాద్, డీవిఎం శ్రీనివాసరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి గౌరి, డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి, ఈఓఆర్‌డి భవాని, దేవాదాయశాఖ సహాయ కమీషనర్ చిట్టెమ్మ , డీఎస్‌పి బాలాజి, బిసీ సంక్షే అధికారి రబ్బాని భాషా, తవణంపల్లె తహశీల్దార్ సుధాకర్, స్థానిక సర ్పంచ్ శాంతి సాగర్‌రెడ్డి, యోగా గురువు, శ్రీనావాసులునాయుడు,కాణిపాకం ఆలయ అధికారులు, సిబ్బంది, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## సిఎం జిల్లాలో ప్రాధాన్యతలేని ఎమ్మెల్యేలు!

### -సీనియర్లకు దక్కని సముచితస్థానం!!

ప్రభాతవార్త-తిరుపతి:

పార్టీకోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి గుర్తింపు ఉంటుందని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత,మంత్రి నారాలోకేశ్ మాటలు ఆచరణకు నోచుకోవడం లేదనేది సీనియర్ తెలుగు తమ్ముళ్ళనుండి విమర్శలు గుప్పుమంటున్నాయి. మహానాడు వేదికగా పార్టీలో ప్రాణసమానులైన కార్యకర్తల కష్టానికి తగిన ప్రాధాన్యతనిస్తామని ప్రకటన కంటి తుడుపేనని వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా ఇటీవల మూడు విడతల నామినేటెడ్ పదవుల పందేరంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన టిడిపి సీనియర్ నేతలకు కనీసం పదవులు ఇవ్వక పోవడమేనని నిట్టూర్చుతున్నారు. ఇదే ధోరణి కొనసాగితే రానున్న రోజుల్లో అధికారపార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై కూడా బాబు గుర్తుమనడం ఖాయమని అంతర్మథనం చెందుతున్నారు. ఇప్పటికే ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులకు ఉన్న ప్రాధాన్యత పార్టీలో నాలుగు దశాబ్దాలుగా జెండా మోసి, కష్టకాలంలో అండగా నిలబడిన వారికి ఇవ్వడంలేదనే అసహనంతో ఉన్నారు. సిఎం సొంత జిల్లాలో పార్టీలో పదవులుగానీ, నామినేటెడ్ పదవుల కేటాయింపుల్లో కనీసం మాటకైనా ఎమ్మెల్యేలనుండి అభిప్రాయాలు తీసుకోలేదనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. ఉన్న 13మంది కూటమి పార్టీల ఎమ్మెల్యేల్లో కుప్పం నుండి సిఎం చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తుండగా, తిరుపతిలో జనసేనపార్టీ ఎమ్మెల్యే శ్రీనివాసులు కొనసాగుతున్నారు.

జిల్లాలో ఎమ్మెల్యేలు ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో అనుకున్న స్థాయిలో పనితీరు లేదనేది పార్టీ అధిష్టానం దృష్టిలో ఉంది. వీరిపై ఆగ్రహంతోనే సీనియర్‌నేతలకు కూడా నామినేటెడ్ పదవులు దక్కలేదనేది ఇప్పుడు చర్చమొదలైంది. ప్రజలనుండి ఎమ్మెల్యేల పనితీరుపై సదభిప్రాయం లేదనే వ్యాఖ్యలు ఉన్నాయి. పదినెలలపాలనకే వారి పరిస్థితి ఇలా దారుణంగా తయారైందని, రానున్న నాలుగేళ్ళు నియోజకవర్గాల్లో ఏమేరకు ప్రజలకు అందుబాటులో ఉండి మళ్ళీ ఎన్నికల్లో ఓటు అడుగుతారనేది అనుమానమే.నగరి, సత్యవేడు, శ్రీకాళహస్తి, పలమనేరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, చంద్రగిరి, వెంకటగిరి, నాయుడుపేట, గూడూరు, సూళ్ళూరుపేట టిడిపి ఎమ్మెల్యేలు కొనసాగుతున్నారు. ఆరేడుగురు ఎమ్మెల్యేలపై సొంత పార్టీ నేతలేగాక కార్యకర్తలు చివరకు నియోజకవర్గ ప్రజల్లో కూడా ఆ స్థాయిలో వ్యతిరేకత రావడంతో బాబు నివేదిక రాబట్టారు. జిల్లాలో తొలిసారిగా ఎమ్మెల్యేలుగా గెలిచిన వారే ఎక్కువగా ఉన్నారు. పాలనపై పట్టు, నియోజకవర్గాల్లో జనాదరణ లేకపోయిందనేది ప్రధాన విమర్శలు. ఇప్పటికీ చాలావరకు ఎమ్మెల్యేలు చుట్టపుచూపుగా నియోజకవర్గాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారనేది కూడా సర్వే రిపోర్ట్‌లో విస్తుబోయే అంశాలు. మహానాడు తరువాత ఎమ్మెల్యేల జాతకాలు ఆధారంగా సీనియర్ నేతలకు, పార్టీని నమ్ముకుని కష్టపడుతున్న కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చేందుకు చంద్రబాబు సుముఖత చూపుతున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. పార్టీలో క్రియాశీలక పదవుల పదవీకాలం కూడా ముగిసింది.పార్టీ సంస్థాగత ఎన్నికలు జరిపి పదవులు కేటాయింపులో కూడా పనితీరు ప్రామాణికంగా ఉంటుందనేది తెలుస్తోంది. ఎమ్మెల్యేల పనితీరు బాగోలేకుంటే ఆయా చోట్ల మాజీఎమ్మెల్యేలకు,సీనియర్ నాయకులకు పెత్తనం ఇచ్చేందుకు కూడా పార్టీ సిద్దమైందనేది సమాచారం.

## ఆర్టీసీ బస్‌స్టేషన్లలో క్లీన్ గ్రీన్ పాటించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పిలుపు



తిరుపతి కలెక్టరేట్, మే 27 ప్రభాతవార్త ః జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్‌స్టేషన్ల నందు శుభ్రత, పరిశుభ్రత పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ చాంబర్ నుంచి వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా ఆర్టీసీ సంస్థ తిరుపతి జిల్లాలోని అన్ని బస్ డిపో మేనేజర్లుకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని అన్ని బస్‌స్టేషన్ల నందు శుభ్రత పాటించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, టాయిలెట్స్ నిర్వహణ నీటి సౌకర్యం బాగుండాలని ఆదేశించారు. ప్రయాణికులు ప్రయాణించే బస్సులు అన్ని కండిషన్‌లో ఉండేటట్లు చూసుకుంటూ ఏదైనా మరమ్మత్తులు వచ్చిన వెంటనే మరమ్మత్తులు చేయాలని, లేని పక్షంలో వేరే బసస్సులను వేయాలని తెలిపారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత డిపో మేనేజర్లదే అని ఆదేశించారు. బస్ స్టేషనల్లో గల షాపులలో ఉండే వస్తువులను ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, ఎమ్మార్పీ ధరలకు కంటే ఎక్కువ ధరలకు అమ్మరాదని ఆదేశించారు. అలా అమ్మిన దుఖాణంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏదో ఒక సమయంలో అనుకోకుండా బస్‌స్టేషన్లను ఆకస్మిక తనిఖీలు చేస్తానని హెచ్చరించారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా ప్రజా రవాణాశాఖాధికారి కె. వెంకటరావు, తిరుపతి బస్ట్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ డి.రామచంద్రనాయుడు, తిరుమల డిపో మేనేజర్ విశ్వనాథం, తిరుపతి డిపో మేనేజర్ బాలాజీ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

### తల్లంపాడులో

## పట్టపగలే చోరీ ...

### 4సవర్లు బంగారు-3వేలు నగదు అపహరణ...

నాయుడుపేట, మే 27 ప్రభాతవార్త ;

మండలంలోని తల్లంపాడులో నివాసం ఉంటున్న వేలూరు మీన,నరేష్ ఇంట్లో ఎవ్వరులేని సమయంలో బీరువాతాళాలు పగలగొట్టి లాకర్‌లో ఉన్న నాలుగుసవర్ల బంగారు నగలు, మూడువేల రూపాయలు నగదును అపహరించుకొని వెళ్ళినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.తల్లంపాడు జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న మీన, నరేష్ శ్రీసిటిలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు.రోజులాగానే సోమవారం భార్యభర్తలు ఇద్దరు ఉదయం ఉద్యోగానికి వెళ్ళి సాయ ంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటితాళాలు,బీరువా తాళాలు పగలగొట్టి లాకర్‌లో ఉన్న నాలుగుసవర్లు బంగారు నగలు,మూడువేలు రూపాయలు నగదును గుర్తుతెలియని దుండగులు అపహరించుకొని వెళ్ళినట్లు భాదితులు దొరవారిసత్రం పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు.విషయం తెలుసుకొన్న నాయుడుపేట సిఐ సంఘమేశ్వరావు తనసిబ్బందితో కలిసి సంఘటన స్థలంకు చేరుకొని క్లూస్‌టీమ్ ద్వార వేలిముద్రలు,ఆధారాలు స్వేకరించారు.భాదితులను అడిగి వివరాలు స్వీకరించి కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

### తిరుచానూరులో అత్యాధునిక డ్రోన్లతో

## రాత్రిపూట నిఘా

### - అందుబాటులో నాలుగు మెట్రిక్ థర్మల్ డ్రోన్లు



తిరుచానూరు, మే 27, ప్రభాతవార్త:

తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రావు ఆదేశాల మేరకు తిరుచానూరు పోలీస్ స్టేషన్లో 4 అత్యాధునిక రాత్రిపూట విధులు నిర్వహించే డ్రోన్ కెమెరాలను అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా తిరుచానూరు పోలీస్ స్టేషన్ సిఐ సునీల్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి ఎస్పీ ఆదేశాలతో అత్యాధునిక మాట్రిక్ థర్మల్ డ్రోన్ కెమెరాలుతో తిరుచానూరులో పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట నిఘా పటిష్టవంతంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడులో, జాతీయ రహదారి సమీప ప్రాంతాల్లో పర్యవేక్షించామని, అక్కడ హిజ్రాలు ఎక్కువ సంఖ్యలో తిరుగుతున్న దృశ్యాలతో వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని వారిని ప్రశ్నించామని తెలిపారు. తాము ఎవరిని ఇబ్బందికి గురిచేయడం లేదని, ఊరికినే తిరిగామని సమాధానం ఇచ్చారు. వారందరికీ మొదటి తప్పుగా భావించి ఇంకెప్పుడు జాతీయ రహదారులు సమీపంలో ఎక్కడ కనిపించినా చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని కౌన్సిలింగ్ ద్వారా హిజ్రాలను హెచ్చరించామని తెలిపారు. ఇకపై ప్రతిరోజు డ్రోన్ల సహాయంతో కాళీ ప్రదేశాలు అనుమానిత ప్రాంతాల్లో, డ్రోన్ల ద్వారా రాత్రిపూట గస్తీ కొనసాగిస్తామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

### నడకమార్గంలో భక్తుల భద్రతకు

## పటిష్ట వ్యూహం

తిరుమల,మే 27ప్రభాతవార్తప్రతినిధి:



తిచుమలకు కాలినడకడన వస్తున్న భక్తుల భద్రతకు మరింతగా వ్యూహాత్మకంగా టెక్నాలజీ అమలుచేసేందుకు టిటిడి అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అలిపిరి కాలినడక మార్గంతోబాటు రెండు ఘాట్‌రోడ్లను ''చిరంతర వి ాత''ప్రాంతాలుగా చేయడానికి చర్యలు తీసుకుంటు న్నారు. మానవ, వన్యప్రాణుల ఘర్షణ నివారణ చర్యలు తీసుకునేందుకు మంగళవారం సాయంత్రం టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధ్యక్షతన టిటిడి ఈఓ శ్యామలరావు (వర్చువల్), అధికారులతో గోకులం విశ్రాంతి భవనంలో సమీక్షసమావేశం జరిగింది. అలిపిరి మెట్లమార్గంలో 2.5కిలోమీటర్లు ఏడవమైలునుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు పటిష్టభద్రత, నిఘాపై ప్రత్యేక దృష్టి, దీర్ఘకాలిక చర్యలపై అటవీశాఖ సహకారం వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

## గర్భిణీలకు స్కానింగ్ చేస్తే చట్టరీత్యా చర్యలు

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి

చిత్తూరు, మే 27 ప్రభాతవార్త:



జిల్లాలో ఎక్కడైనా ఆర్ఎంపిలు గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించి నివేదికలు వస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి స్పష్టం చేశారు. ఆర్ఎంపిలకు గర్భిణీ స్త్రీలను స్కానింగ్ పరీక్షలు నిర్వహించే అధికారం లేదని ఆమె పేర్కొన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఆర్ఎంపిలు గర్భిణీ స్త్రీలను స్కానింగ్ సెంటర్లకు రెఫర్ చేసే అధికారం లేదని, ఎవరైనా అలా చేస్తే చట్ట ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. స్కానింగ్ సెంటర్లకు గర్భిణీ స్త్రీలను రెఫర్ చేసిన ఆర్ఎంపిలకు, స్కానింగ్ సెంటర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. పిఎన్‌అండ్‌పిఎన్‌డిటి యాక్ట్‌ను పక్కాగా అమలు చేస్తే ఆడపిల్లల నిష్పత్తి సమాజంలో పెంచవచ్చునన్నారు. అన్ని రంగాల్లో ఆడపిల్లలకు స్థానం కల్పించాలని ఆమె తెలిపారు.

## రోగుల దగ్గరకే వైద్యం

### -అదే బర్డ్ డైరెక్టర్‌గా డాక్టర్ జగదీశ్ సొంతం

### నేడు బర్డ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ

తిరుపతి,మే 27ప్రభాతవార్త:



బర్డ్ ఆస్పత్రిలో డైరెక్టర్‌గా పనిచేసినంత కాలం రోగుల వద్దకే వైద్యసేవలందించిన ఘనత డాక్టర్ గూడూరు జగదీశ్ సొంతం చేసుకున్నారనేది అత్యధికసంఖ్యలో చికిత్స లందుకున్న వారి అభిప్రాయం. సరిగ్గా ఇదే నానుడితో మళ్ళీ ఆయన బర్డ్ డైరెక్టర్‌గా సుదీర్ఘసేవలందించేందుకు నియామకమయ్యారు. ఆయన బుధవారం ఉదయం బర్డ్ డైరెక్టర్‌గా బాధ్యతలుచేపడుతున్నారు. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో బర్డ్ సేవలు, వైద్యం నిర్వీర్యంకావడం, పలువురు రోగులు కూడా ఏకంగా టిటిడి ఉన్నతాధికారులకు ఆవేదన వ్యక్తం చేయడం జిరగింది. చాలావరకు శస్త్రచికిత్సలు అందించలేని పరిస్థితికి బర్డ్‌ను తీసుకువచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తాయి, పదినెలల క్రిందట కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో తాజాగా బర్డ్ డైరెక్టర్‌గా డాక్టర్ గూడూరు జగదీశ్‌ను నియమించింది. ఆయన నేడు రోగులకు దేవుడిలా సేవలందించే భాగ్యం కలిగింది. అంగవైకల్యంతో పుట్టినవారికి, ప్రమాదాల బారిన పడినవారికి, దివ్యాంగులకు తన శస్త్రచికిత్సలతో పునర్జన్మనిచ్చారనేది అందరికీ తెలిసిన సత్యం. ఇప్పటివరకు వరకు 1.28లక్షల శస్త్రచికిత్సలు నిర్వహించారు. కడపజిల్లా పుల్లంపేట మండలంలోని టి.కమ్మపల్లికిచెందిన వ్యవసాయ కుటుంబంనుండి డాక్టర్‌గా ఎదిగారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట

శ్రీకాళహస్తి, మే 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం మంగళవారం భక్తులతో కిట కిట లాడింది.వేసవి సెలవులు వచ్చినా కానరాని రద్ది మూడు రోజులుగా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.రెండు నెలల తరువాత ఆలయంలో రద్దీ అధికంగా కనబడింది. అంతేకాక రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి.మంగళవారం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. రెండు నెలల తరువాత ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి.వేసవి కాలానికి ముందే శ్రీకాళహస్తీశ్వరాలయం లో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచించిన సంస్కరణలతో ఆలయ ఆదాయాలు గణనీయంగా పెరుగుతున్నాయి. మంగళవారం అయినా భక్తుల తాకిడి తగ్గలేదు. మంగళవారం మధ్యాహ్నం వరకు అమావాస్య ఘడియలు ఉండటంతో భక్తులు కదలి వచ్చారు. ఓ వైపు స్వామి అమ్మవార్లు మరో వైపు సుబ్రమణ్యం స్వామి పూజలతో పునీతమౌంది. భక్తులకు ఇబ్బంది కల్గకుండా ఇఓ డి.బాపిరెడ్డి వారి సిబ్బందిని పరుగులు తీయించారు.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య ఆదివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30 వేల మంది స్వామి అమ్మవార్లును దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో 7031 రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.సంస్కరణలతో ప్రతి ఒక్కరు టిక్కెట్టు కొనుగోలు చేయాలనే నిబంధనలతో ప్రత్యేక దర్శన టిక్కెట్టు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు ఏడు వేల ంరెండువందల డెబై రెండు మందిగా ఆలయ ఇఓ బాపిరెడ్డి వివరించారు.కాగా స్వామిఅమ్మవార్ల అభిషేకాలు 106 జరిగాయి మహాన్యాసపూర్వక ఏదాశ అభిషేకాలు 46



**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్సె పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

◆ఆర్టీసీ ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు చర్యలు
- ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

◆ ఘనంగా శ్రీవీరాంజనేయస్వామి ఆలయ మహాకుంభాభిషేకం పూజలు ప్రారంభం

◆ వెంకన్న దర్శనానికి తప్పని నిరీక్షణ

4లో

# మున్సిపాలిటీలో త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభం

- మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు
- రెండు నెలల్లోగా డంపింగ్‌యార్డ్ చెత్త తొలగింపు !!

కుప్పం, మే 27 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పం మున్సి పాలిటలో త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని మున్సి పల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన కుప్పంలో 'ప్రభాతవార్త ప్రతినిధి'తో మాట్లాడారు. ఇప్పటికే కుప్పంలో ఆధునిక స్మశాన వాటిక బర్నింగ్ యూనిట్, కుప్పంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి,కుప్పం బస్టాండులోని జమీందారు పార్కు అభివృద్ధికి ప్రభుత్వం టెండర్లు పిలిచిందన్నారు. త్వరలోనే టెండర్లు ఖరారవుతాయని తద్వారా పనులు మొదలవుతాయన్నారు. ఇక



కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఇదివరకే సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డులో ఉంచగా ప్రస్తుతం లెగసీ ట్రీట్‌మెంట్ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇందుకు సంబంధించిన మెషినరీని తమిళనాడునుంచి కుప్పానికి తెప్పించామన్నారు. పట్టణంలోని ఫ్లైఓవర్ వంతెన, డికెపల్లి రోడ్, ప్యాలస్ సర్కిల్ ప్రాంతాల్లో వివిధ రకాల మొక్కల కుండీలను ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కుప్పం ప్రజలు చెత్తను రోడ్లపై పడేయకుండా సహకరిస్తున్నారని అందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో కుప్పాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీ చేయడమే తమ లక్ష్యమన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 50వేలు మంజూరు

చౌడేపల్లి, మే 27 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 50వేలు మంజూరైంది. మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్లకు చెందిన ఉదయ్‌కుమార్ గుండె ఆపరేషన్ నిమిత్తం ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సిఫారస్సు మేరకు మంజూరైనట్లు ఎంపి కార్యాలయం నుంచి సమాచారం.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలగా మార్పు

చిత్తూరు, మే 27 ప్రభాతవార్త:

రామకుప్పం మండలం విజలాపురం గ్రామంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలగా మార్పు చేయడం జరిగిందని జిల్లా గిరిజన సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రామకుప్పం విజలాపురం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఈ విద్యా సంవత్సరం 2025-26 నుండి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలగా మార్చడం జరిగిందని, బుధవారం నుండి ఈ పాఠశాలలో 3 నుండి 8వ తరగతి వరకు బాలికలకు మాత్రమే ప్రవేశము తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కుప్పం నియోజకవర్గ పరిధిలోని, జిల్లాలోని గిరిజన బాలికలు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని, ఆశ్రమ పాఠశాలలో బాలికలు చేరడానికి ఎవైనా అనుమానాలు వుంటే పాఠశాల హెడ్మాస్టర్ వెంకటేశ్వర్‌బాబు లేదా జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారిని సంప్రదించాలన్నారు. వివరాలకు 95028 06425 లేదా 94411 40202, 94909 57021 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## మహానాడులో ప్రభుత్వ విప్‌తో పాటు ఎస్ఆర్ పురం నేతల సందడి

శ్రీరంగరాజపురం, మే 27 ప్రభాతవార్త:

కడపలో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహానాడులో మొదటి రోజైన మంగళవారం ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్‌తో పాటు శ్రీరంగరాజపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సందడి చేశారు. ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ రెండు రోజుల క్రితం ఎస్ఆర్ పురంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మండలం నుండి పెద్ద ఎత్తున మహానాడుకు కార్యకర్తలు, నాయకులు రావాలని పిలుపునివ్వడంతో ఇక్కడి నుండి గతంలో ఎన్నడు లేని విధంగా మహానాడు మొదటి రోజే పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళి మహానాడులో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్‌తో పాటు జిల్లా తెలుగుదేశం నాయకులు గంధమనేని జయశంకర్‌నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు జయశంకర్‌నాయుడు, పుల్లూరు కుప్పయ్య, కొత్తపల్లి యోగినాయుడు, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, విపురం సిద్ధయ్యశెట్టి, మాజీ సర్పంచ్ జలంధర్ నాయుడు,కొత్తపల్లిసూరిరెడ్డిలతోపాటుపెద్దఎత్తునమండలంనుండి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## జూన్ నెల నుంచి చౌక దుకాణాల నుంచి సరుకులు సరఫరా

సోమల, మే 27, ప్రభాతవార్త



జూన్ నెల మొదటి వారం నుంచి చౌక దుకాణాల ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తాసిల్దార్ బెన్ను రాజు తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం చౌక దుకాణం డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా ఎలాంటి ఫిర్యాదులు లేకుండా బియ్యం చక్కెర పంపిణీ చేయాలని ఆయన కోరారు. డీలర్ల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. గోడౌన్ నుంచి బియ్యం బస్తాల కొలతలు తక్కువగా వస్తున్నాయని డీలర్లు ఫిర్యాదు చేయడంతో వాటిపై విచారణ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి

శ్రీకాళహస్తి, మే 27 ప్రభాతవార్త



భారతదేశ తొలి ప్రధాని, భారతరత్న నెహ్రూ జన్మదిన వేడుకలను తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి పేదలకు అన్నదానం చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు హజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళిక రూపకర్త, స్వాతంత్ర సమరయోధులు స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ నేటి యువతరానికి ఆదర్శప్రాయులని నాడు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన ఏకైక వ్యక్తి ఒక్క నెహ్రూనే అని కొనియాడారు. తలపా దామోదరంరెడ్డి మాట్లాడుతూ భారతదేశ బాలలు, యువకులు విద్యను అభ్యసించాలనిబాలలకు నిర్బంధ విద్యను, ఉచిత ప్రాథమిక విద్యను, దేశ భవిష్యత్తుకు యువకులే అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నం, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు శ్రీను గౌడ్, గౌస్‌బాషా, ఖలీల్, బాలు, మురళీ పాల్గొన్నారు.

## మహిళ మెడలో చైను చోరీ

తొట్టంబేడు, మే 27 ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో మంగళవారం ఉదయాన్నే కొందరు యువత, మహిళలు వాకింగ్ చేయడం ఆనవాయితీ. ఈనేపథ్యంలో మంగళవారం బంగారమ్మ కాలనీకి చెందిన సురేఖ వాకింగ్ చేస్తుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్రవాహనంలో వచ్చి సురేఖ మెడలో ఉన్న చైను లాక్కుని పరారయ్యారు. దీంతో ఆమె హుటాహుటిన టుటౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సిఐకు పిర్యాదు చేసింది. చోరీకి గురైన చైను 3.5సవర్లు ఉంటుందని బాధితురాలు పేర్కొంది. దీనిపై కేసునమోదు చేసినట్లు సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు.

## మహానాడులో కడప "దేశం"నేతలు



కడపలో జరుగుతున్న మహానాడులో తిరుపతి టిడిపి నాయకులు పాల్గొన్నారు. నరసింహ యాదవ్, దివాకర్‌రెడ్డి, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు

ప్రభాతవార్త-తిరుపతి

## మహానాడుకు తరలిన కుప్పం తెలుగుతమ్ముళ్లు

కుప్పం, మే 27 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కడప జిల్లాలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంకు కుప్పం నుంచి తెలుగుతమ్ముళ్లు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, రాష్ట్ర విద్య మౌలిక వసతుల కార్పోరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, టిటిడి బోర్డు సభ్యుడు శాంతారాం, రాష్ట్ర ప్రొఫెషనల్ వింగ్ ఉపాధ్యక్షుడు డా॥ వెంకటేష్‌తో సహ నియోజకవర్గంలో వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, మండల పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళా విభాగం నేతలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. బుధ, గురువారాల్లో సైతం కుప్పం నుంచి ప్రత్యేక బస్సుల్లో తెదేపా శ్రేణులు మహానాడుకు హాజరు కానున్నాయి.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు అడ్మిషన్లు

- జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి మూర్తి

కుప్పం, మే 27 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రామకుప్పం మండలం విజలాపురంలో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను బాలికల ఆశ్రమ పాఠశాలగా మార్పు చేసినట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి మూర్తి తెలిపారు. ఈ పాఠశాలలో 2025-26విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు గాను ఈనెల 28నుంచి అడ్మిషన్లు చేపడుతున్నట్లు తెలిపారు. 3-8 తరగతుల వరకు బాలికలకు మాత్రమే అడ్మిషన్లు జరుగుతాయన్నారు. కుప్పం నియోజకవర్గం, జిల్లాలో ఉన్న గిరిజన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాఠశాలలో ప్రవేశాలకు గిరిజన సంఘాల ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు అవగాహన కల్పించి సహకరించాలని కోరారు. వివరాలకు పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర బాబు 9502806425నెంబరు, లేదా గిరిజన సంక్షేమ శాఖాధికారి 9441140202,9490957021నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## పంపిణీకి సిద్ధంగా వేరుసెనగ విత్తనాలు

కుప్పంరూరల్, మే 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఏటా రైతులకు రాయితీతో ఖరీఫ్ సీజన్‌లో అందించే వేరుసెనగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. కుప్పం మండలానికి మొదటి విడతగా 550క్వింటాళ్ల విత్తనాలు చేరుకున్నాయి. మరో వెయ్యి క్వింటాళ్లకు వ్యవసాయాధికారులు ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం వేరుసెనగ ధర ఖరారు చేస్తే రైతులకు పంపిణీ చేసేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతోంది.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

పలమనేరు,మే 27,ప్రభాతవార్త:



అప్పుల బాధతో ఓ రైతు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది.పోలీసుల కథనం మేరకు..మండలంలోని కొలమాసనపల్లె పంచాయితీ మాదిగబండ గ్రామానికి చెందిన చంద్రమోహన్(40) అప్పుల బాధతట్టుకోలేక తన పొలం వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.సమీప పొలం రైతులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు ధర్యాప్తు చేస్తున్నారు.

## విత్తన వేరుశెనక్కాయలు వచ్చేశాయోచ్...!

చౌడేపల్లి, మే 27 ప్రభాతవార్త



ఖరీఫ్‌సాగు కోసం విత్తన శెనక్కాయలు గోదాములకు చేరుకొంటున్నాయి. మండలానికి 1059క్వింటాళ్ళ విత్తన శెనక్కాయలు మంజూరు అయ్యాయని వ్యవసాయాధికారిణి జ్యోతమ్మ తెలిపారు. ధరల వివరాలు ప్రభుత్వం నుంచి రాలేదన్నారు. ఈమేరకు స్థానిక రైతు సేవా కేంద్రంలోని గోదాములో విత్తన శెనక్కాయలు పంపిణీకి సిద్దం చేస్తున్నారు. వానలను తెచ్చే నైరుతీ రుతుపవనాలు ముందుగానే వచ్చాయన్న వాతావరణ సూచనల మేరకు రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధమవుతున్నారు. దీంతో విత్తన వేరుశెనక్కాయలకు మంచి గిరాకీ వుంటుంది.

## మొరాయించిన సర్వర్లతో ఆగిన ఆధార్ నమోదు

చౌడేపల్లి, మే 27 ప్రభాతవార్త



ఆధార్ నమోదు ప్రక్రియలో సర్వర్లు మొరాయిం చడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. స్థానిక సచివా లయం వద్ద ఆధార్‌లోని పలు అంశాలలో మార్పులు, చేర్పుల నమోదు కోసం చుట్టు పక్కల గ్రామాల నుంచి మహిళలు, చిన్నారులు, వృద్ధులు తరలి వచ్చారు. ఉదయం నుంచి సర్వర్లు పనిచేయలేదు. దీంతో సాయంత్రం వరకు వేచి వుండి ఇళ్ళకు తిరుగుముఖం పట్టారు. జిల్లా మొత్తం సర్వర్లు పనిచేయక పోవడంతో ఆధార్ నమోదు ప్రక్రియ జరగలేదని అధికారులు వెల్లడించారు.

## సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి : గువ్వల

చౌడేపల్లి, మే 27 ప్రభాతవార్త

సిమెంటు రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని మండల టిడిపి అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి), అన్నారు. స్థానిక శ్రీలక్ష్మీశ్రీనివాసా కళ్యాణమండపం వీధిలో మండల పరిషత్ నిధులు రూ. 6లక్షలతో నిర్మితమవుతున్న సిమెంటు రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ ప్రాంతంలో రోడ్డుకోసం యేళ్ళ తరబడి నిరీక్షిస్తున్నామనీ, ఎట్టకేలకు రమేష్‌రెడ్డి చొరవతో సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టారని ఈ ప్రాంత వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తేదేపా నాయకులు అర్జున్‌రాయల్, పవన్‌కుమార్, కుమార్‌రెడ్డి, మునీ, శంకర తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మృతి చెందిన హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం

చిత్తూరు, మే 27 ప్రభాతవార్త:



కార్వేటినగరం పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన కుబేంద్ర సతీమణి శివానికి ఎస్పీ మణికంఠ చందోలు మంగళవారం కార్పస్ ఫండ్ నుండి ఒక లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అలాగే పోలీసు శాఖలో చిత్తూరులో క్లాస్-4 ఎంప్లాయిగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన శ్యామలకుమారి కుమారుడు ప్రశాంత్‌కు ఎస్పీ మణికంఠ చందోలు పోలీసు కార్పస్ ఫండ్ నుండి ఒక లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మణికంఠ చందోలు మృతి చెందిన పోలీసు కుటుంబసభ్యులను పరామర్శించి పోలీసు శాఖ తరపున అన్ని విధాల సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. పోలీసు శాఖ తరపున మృతి చెందిన పోలీసు కుటుంబాలకు అందాల్సిన ప్రయోజనాలు ఆలస్యం కాకుండా చూస్తామని, ఎద్దైనా సమస్యలు వుంటే నిరభ్యంతరంగా తనను కలిసి చెప్పుకుని పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ బి సెక్షన్ సూపరిటెండెంట్ సుబ్రమణ్యం, క్లర్క్ పార్థసారధి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కడప మహానాడుకు సుకుమార్ బాబు సేన

పుంగనూరు, మే 27, ప్రభాతవార్త



కడప జిల్లా కేంద్రంలో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ మహానాడు సభలకు పుంగనూరు నుంచి సుకుమార్ బాబు సేన బయలుదేరింది. విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పది కార్లలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసినందుకు సుకుమార్ బాబు సేన ఆధ్వర్యంలో ముందుకు వెళ్తామన్నారు. పట్టణంలోని హైస్కూల్ వీధిలో పార్టీ జెండాను ఊపి వాహనాలను సాగనంపారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, సులోచన, ఆఫ్ రోజ్, సలీం, ప్రతాప్, నవీన్, గులాబ్, కృష్ణవేణి, నాగవేణి పాల్గొన్నారు.

## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం

పుంగనూరు రూరల్, మే 27, ప్రభాతవార్త




యోగ సాధన ద్వారానే భారత దేశ ప్రజలు ప్రపంచంలోనే అత్యంత శారీరిక మానసిక దృఢమైన వారుగా వందల ఏళ్ల క్రితమే గుర్తింపు సాధించారని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. పురపాలక పరిధిలో యోగాంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ఇందిర కూడలి నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. సర్వరోగ నివారణగా యోగాను జీవితంలో ఓ భాగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బరాయుడు, డాక్టర్ గౌరీ శ్రీ, టీడీపీ నేత సీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాల్ చేసుకుని ఇస్తానని.. సెల్ ఫోన్ తో జంప్

పుంగనూరు రూరల్, మే 27, ప్రభాతవార్త

ఒకసారి ఫోన్ చేసుకుని ఇస్తానని నమ్మించి, ఫోన్‌తో ఉడాయించిన సంఘటన మంగళవారం ఉదయం పట్టణంలో జరిగింది. ఆర్టీసీ డిపో ఎదురుగా గల టూ వీలర్ వాటర్ వాష్ టూ వీలర్ వాటర్ వాష్ యజమాని సునీల్ వద్ద మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి కాల్ చేసుకుని ఇస్తానని సునీల్‌ను సెల్ఫోన్ అడిగాడు. ఆ వ్యక్తికి సునీల్ సెల్ఫోన్ ఇచ్చాడు. ఫోన్‌లో మాట్లాడినట్టు నటించి సెల్ ఫోన్‌తో ఉడాయించాడు. బాధితుడు సునీల్ పోలీసులను ఆశ్రయించాడు. ఘటనపై పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం

పూతలపట్టు, మే 27, ప్రభాతవార్త



పూతలపట్టు మండలం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద నిధులను ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు దుర్వినియోగం చేస్తున్నట్టు ఆరోపణ వస్తున్నాయి. పాటూరుకి చెందిన కీర్తి అనే మహిళ ప్రైవేటు ఫ్యాక్టరీలలో పనిచేస్తుండగా ఆమె పేరు మీద ఉపాధి హామీ పథకంలో పేరు నమోదు చేసి మాస్టర్ వేసి ఆమె సంతకం ఫోర్జరీ చేసి నిధులు కాజేయొచ్చని కీర్తి అనే మహిళను బ్యాంకులో డబ్బులు పడిందని తీసి ఇద్దరా ఒత్తిడికి ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు గురి చేస్తున్నట్టు బాధిత మహిళ ఆరోపించింది. దీనిపై పూతలపట్టు మండల ఎంపీడీవో చొరవ తీసుకొని ఇలాంటి అన్యాయాలు జరగకుండా ఉపాధి హామీ పథకం కింద నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ఉంది బాధిత మహిళ, స్థానిక ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, మే 27 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థా నంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకా నికి భక్తులు మంగళవారం లక్ష రూపాయలను విరా ళంగా అందజేశారు. ఈమేరకు కృష్ణా జిల్లా మైల వరంకు చెందిన పెద్దనేని శ్రావణి, సుధలు నిత్యా న్నదాన పథకంకు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఆలయ సూపరెంటెంట్ కోదండపాణికు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఐరాలలో వైభవంగా శ్రీపాలేటమ్మ జాతర

ఐరాల, మే 27 ప్రభాతవార్త:



మండల కేంద్రం ఐరాలలో గార్గేయనదీ తీరంలో వెలసిన శ్రీపాలేటమ్మ జాతర మంగళవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆలయంలో శ్రీపాలేటమ్మ జాతర వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈమేరకు మంగళవారం శ్రీపాలేటమ్మ ఆలయంలో 48వ గంగ జాతర వేడుకలను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంకె.బాలాజి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో వేకువజామున 5 గంటలకు అమ్మవారి శిరస్సు ప్రతిష్టించారు. అనంతరం తెల్లవారు జామున అమ్మవారికి తెరతీసి తొలిపూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి అంబలి పోసి, మహిళలు పెద్దఎత్తున పొంగళ్ళు పెట్టి, చీరసారెలు సమర్పించి జంతుబలులతో మొక్కులు తీర్చుకున్నారు. ఈజాతర వేడుకల్లో ఐరాల పరిసర గ్రామాలకు చెందిన భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. భక్తుల కాలక్షేపం నిమిత్తం ఉదయం నుండి రాత్రి వరకు పిల్లగ్రోవి, చెక్కభజనలు, పండరి భజనలు, గెరిగ నృత్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే భక్తులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈవేడుకల్లో శ్రీపాలేటమ్మ యువజన సంఘం, భక్తులు, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## కీరవాణికి స్వాగతం

శ్రీకాళహస్తి,మే 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి భక్తి భావంతో విచ్చేసిన సనీ సంగీత దర్శకులు,గాయకులు ఎంఎం కీరవాణి మంగళవారం విచ్చేసారు. ఆయన ఆలయానికి సమీపంలోని ఎంజిఎం కార్పొరేట్ అతిధి గృహంలో బస చేసారు. ఆయనకు అతిధి గృహం నిర్వాహకులు,యజమాని గుడ్లూరు మయూర్ ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. ఆతిధ్యం ఇచ్చారు.శ్రీకాళహస్తికి వచ్చిన సందర్భంగా కీరవాణిని మయూర్ దుశ్శాలువతో సత్కరించారు. శ్రీకాళహస్తికి రావటం తనకు ఎంతో ఆనందంగా ఉందని అయితే ఇక్కడ యువకుడైన మయూర్ ఆతిధ్యం, సత్కరం తనకు ఎంతో ఆనందం కల్గించిందన్నారు.

## బాటగంగమ్మను దర్శించుకున్న తిరుపతి మేయర్

తిరుమల,మే 27ప్రభాతవార్తప్రతినిధి:



తిరుమలలో గ్రామదేవత బాటగంగమ్మను మంగళవారం ఉదయం తిరుపతి నగరమేర్ డాక్టర్ శిరీష దర్శించుకున్నారు. అమ్మవారి జాతర వేడుకల్లో ఆమె తిరుమలకు చేరుకుని పూజలు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## మహానాడులో తెలుగుతమ్ముళ్ల సేవాభావం

శ్రీకాళహస్తి, మే 27 ప్రభాతవార్త



తెలుగుజాతి ఐక్యతకు పాటుపడుతూ తెలుగోడి సత్తాను ప్రపంచానికి తెలియజేసేందుకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతి నాయుడు పేర్కొన్నారు. వైఎస్ఆర్ కడపజిల్లాలో తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్టు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన పార్టీ బిసి నాయకులు పేటబాలాజీరెడ్డి, మునిరాజయాదవ్, మరియు కొల్లంగుంట మణిలు రక్తదానం చేసి తమ సేవానిరతిని చాటుకున్నారు. ఈసందర్భంగా రక్తదానం చేసిన దాతలకు ఎన్టీఆర్ ట్రస్టు సిఈఓ, విశ్రాంత డిజిపి రాజేంద్రప్రసాద్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.తెదేపా నాయకులు మిన్నల్‌రవిర, డా.ఉమేష్‌రావు, యం. యస్.రెడ్డి, భాస్కర్, కోటచంద్రశేఖర్, రాఘవులు, కృష్ణమూర్తి, మణికంఠ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలిన టీడీపీ నేతలు

విజయపురం, మే 27 ప్రభాతవార్త: మహానాడుకు మంగళవారం టీడీపీ నేతలు కడపకు బయలుదేరారు. మండల, జిల్లా, రాష్ట్ర కార్యవర్గం ప్రతినిధులు సుమారు 30 మంది బయలుదేరారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, నాయకులు గజేంద్రనాయుడు, దశరథరాజు, సుధాకర్‌రాజు, బాలాజీనాయుడు, అశోక్, నారాయణరాజు, రవిరాజు, మురళీనాయుడు, పురుషోత్తం, శివలింగం, మురళి, సుధాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు బయలుదేరిన తొట్టంబేడు తెలుగుతమ్ముళ్ళు



.తొట్టంబేడు, మే 27 ప్రభాతవార్త వైఎస్ఆర్ కడపజిల్లాలో జరిగిన మహానాడుకు తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళమునిరాజ నాయుడు ఆధ్వర్యంలో పలువురు నాయకులు బయలుదేరి వెళ్ళారు. మూడు రోజుల పాటు నిర్వహించే మహానాడుకు మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజనాయుడు ఆధ్వర్యంలో మాజీ జడ్పీటిసి పి.వెంకటాచలం పూడి మాజీ సర్పంచ్ మునిరత్నం, బోనుపల్లి మాజీ సర్పంచ్ రామానాయుడు,శంకరనాయుడు, లెక్కలమురళీనాయుడు, తాటిపర్తి రవీంద్రరెడ్డి,కమల్, కామేష్‌యాదవ్, శ్రీకాళహస్తి మండల జడ్పీటిసి వెంకటసుబ్బారెడ్డి, భాస్కరయ్య, రాజేంద్ర, సుశేఖర్‌నాయుడు పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## మహానాడులో ఎంఎల్ఏతో శ్రీకాళహస్తి నాయకులు

శ్రీకాళహస్తిరూరల్, మే 5 ప్రభాతవార్త



వైఎస్ఆర్ కడపజిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజ కవర్గం నుంచి భారీ ఎత్తున తెలుగుదేశంపార్టీ నాయకు లు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈనేపథ్యంలో ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డిని కలసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, యువనాయకులు కన్నలి ప్రతాప్‌రెడ్డి, నెమళ్ళూ రుసుబ్రమణ్యం(బుజ్జి), ప్రతాప్, ఆర్ముగం,భాస్కర్‌గౌడ్ తదితరులు ఎంఎల్ఏను కలసిన వారిలో ఉన్నారు. కాగా మరో రెండురోజుల పాటు జరిగే మహానాడు కార్యక్రమంలో కూడా పాల్గొంటామని నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

# తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి(రవాణ),మే 27ప్రభాతవార్త

తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్స వాలు జూన్ 2వతేదీ నుండి 10వతేదీ వరకు జరిగేందుకు పోస్టర్లను మంగళవారం టిటిడి ఈఓ జె.శ్యామలరావు ఆవిష్కరించారు. టిటిడి పరిపాలన భవనంలో బ్రహ్మోత్స వాల తన ఛాంబర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. భక్తులకోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు, ప్రతి రోజూ వాహనసేవలు ఉంటాయన్నారు. బ్రహ్మోత్స వాలకు 29వతేదీ గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. బ్రహ్మోత్స వాల్లో ప్రతిరోజూ ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు,రాత్రి 7గంటల నుండి 9వరకు స్వామివారి వాహనసేవలు జరగనున్నాయి. వార్షిక బ్రహ్మోత్స వాలకు



జూన్ 1వతేదీ ఆదివారం సాయంత్రం సేనాధిపతి ఉత్స వం, అంకురార్పణతో బ్రహ్మోత్స వాలకు శ్రీకారం చుడతారు. జూన్ 2వతేదీ సోమవారం ఉదయం ధ్వజారోహణం ఉంటుంది. గోవిందరాజస్వామికి తొమ్మిదిరోజుల బ్రహ్మోత్స వాల్లో వాహనసేవలు జరిగే వివరాలను టిటిడి వెల్లడించింది. ఈ సందర్భంగా తొమ్మిది రోజులు టిటిడి అన్నమాచార్యప్రాజెక్టు, దాససాహిత్యప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి. బ్రహ్మోత్స వాల్లో ప్రధానంగా 2జూన్ వతేదీ రాత్రి పెద్దశేషవాహనం, 4వతేదీ ఉదయం సింహవాహనం, 6వతేదీ రాత్రి గరుడవాహనం, 7న రాత్రి గజవాహనం, జూన్ 9న ఉదయం రథోత్స వం, 10న ఉదయం చక్రస్నానంతో ముగుస్తాయి.

కార్యక్రమంలో టిటిడి జెఈఓ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీఈఓ విఆర్‌శాంతి, ఎఈఓ మునికృష్ణారెడ్డి, అర్చకులు పాల్గొన్నారు

## జూన్ 1 నుంచి డీలర్లచే నిత్యావసర సరకులు పంపిణీ జరగాలి

విజయపురం, మే 27 ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 1 నుంచి రేషన్ కార్డు నిత్యావసర సరకులు పంపిణీ జరగాలని తహసీల్దార్ కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు చక్కగా పని చేయాలని లేని పక్షంలో తగు చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే నిత్యావసర సరకులు అందించాలని కోరారు. కొలతల్లో వ్యత్యాసాలు రాకూడదని, సివిల్ సప్లయ్ గెడ్డంగి నుంచి సరైన తూకాలు వేసి తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క డీలరుకి రిజిస్టర్ ఉంచుకోవాలని, రేషన్‌షాపు ముందు బ్లాక్ బోర్డు ఏర్పాటు చేసి అందులో నిత్యావసర ధరలు రాయాలని అన్నారు. సమావేశంలో ఎంఆర్ఐ మార్కొండయ్య, పలువురు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ఎంపి మంత్రి

శ్రీకాళహస్తి,మే 27 ప్రభాతవార్త



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరా లయంలో వెలసిన స్వయంభువు వాయు లింగేశ్వరుని దర్శనానికి దేశ విదేశాల నుంచి అతిథులు హాజరౌతున్నారు. మంగళవారం రాహు కాల సమయంలో మధ్యప్రదేశ్ సాంకేతిక, రవాణా,పట్టణాభివృద్ది శాఖా మాత్యుతలు భూపేంద్రసింగ్ కుటుంబసభ్యులతో విచ్చేసారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్‌మేరకు దక్షిణ గోపురం వద్ద ఆలయాధికారులు స్వాగతం పలికారు.కాగా రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్ పర్యవేక్షణలో బిజెపి నాయకులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న మంత్రి కుటుంబసభ్యులకు దర్శనానంతరం మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వచనాలుఅ ందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. పిఆర్‌ఓ దుర్గా ప్రసాద్ ఏర్పాట్లును పర్యవేక్షించారు. బిజెపి నాయకులు ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, వెంకటేష్, చందు రాయల్, గిరిధర్‌సాయి, నాన్సీ, హూకూం సింగ్ తదితరులు పాల్గొన్నారు

## దేవాలయం గోడలపై పిచ్చిమొక్కలు:దెబ్బతింటున్న కట్టడాలు

శ్రీకాళహస్తి,మే 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయ కట్టడాలపై పిచ్చిమొక్కలు మొలచి కట్టడాలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యపై అధికారులుస్పందించాల్సి ఉంది.ఓ వైపు బిక్షాల గాలిగోపురంపై పచ్చని చెట్లు మొలచి దర్శనమిస్తున్నాయి. మరో వైపు మూడవగేటు (జలవినాయకుని ఆలయం ఎదురుగా) ప్రహరిగోడ లైనింగ్ పనుల్లో మధ్యలో పిచ్చిమొక్కలు పెరిగి వేళ్ళు గోడల్లోకి నాటుకుపోవటంతో రివిట్‌మెంట్ దెబ్బతింది. ఓ వైపు రివిట్‌మెంట్ రాళ్ళు కిందకు జారుతుండగా ప్రమాదం పొంచి ఉంది. అంతేకాక దిగువ భాగాన కార్లు పార్కింగ్ చేసి ఉంటున్నారు. పొరబాటున రాళ్ళు కార్లమీద పడితే ఏం జరుగుతుందో అని పలువురు పరిశీలకులు ఆందోళన చెందుతున్నారు.పురాతన కాలం నాటి నిర్మాణాలు కావటంతో గోడల మీద పిచ్చిమొలకలు మొలుస్తున్నాయి. వాటిని గుర్తించి తొలగించాల్సిన అధికారులు ఎందుకో పట్టించుకోవటం లేదు.దాంతో కట్టడాలు దెబ్బతింటున్నాయి. ఓ ప్రైవేటు వ్యక్తి మధ్య సుప్రీం కోర్టులో వివాదం నడుస్తున్న ఓ సత్రం పై గోడల్లోంచి పెద్ద మాను పెరిగింది.ఇది ప్రమాదకరంగా మారింది.

## ల్యాబ్‌టెక్నిషియన్ హఠాన్మరణం

శ్రీకాళహస్తి,మే 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో సేవలందిస్తూ ఆనంద్‌రెడ్డి రిటైర్డ్ అయిన తరువాత శారద ల్యాబ్స్ ఏర్పాటు చేసుకొని సేవలందిస్తున్నారు. శ్రీకాళహస్తిలోని దేవాలయంలో పని చేసే ఉద్యోగులకు సేవలందిస్తూ జీవితం గడుపుతున్న ఆనంద్‌రెడ్డి ఒక రోజు క్రితం రామేశ్వరం వెళ్ళి దర్శనం చేసుకున్నారు.మంగళవారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయానికి వెళ్ళి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.మధ్యాహ్నం వరకు ల్యాబ్‌లో పని చేసిన ఆయన ఇంటికి వెళ్ళి భోజనం చేసి కునుకు తీసారు.సాయంత్రం కాళ్ళు నొప్పులని డాక్టర్ వద్దకు తీసుకెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించటంతో కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఆనంద్‌రెడ్డి మృతికి పలువురు సంతాపాలు తెలిపారు.

## డీఎంహెచ్‌ను కలిసిన 104 ప్రతినిధులు

తిరుపతి హెల్త్, మే 27 ప్రభాతవార్త ః



అడిషనల్ డైరెక్టర్ అనిల్‌కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ బాలకృష్ణ నాయక్‌ను 104 నిర్వహణ సంస్థ భవ్య కంపెనీ నుంచి ప్రతినిధులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో 104 రీజనల్ మేనేజర్ ఖలీమ్, 104 జిల్లా మేనేజర్ శేష సైనారెడ్డి, ఎగ్జిక్యూటివ్ రాజేష్, రాకేష్ పాల్గొన్నారు. అదేవిధంగా మొబైల్ మెడికల్ యూనిట్లను సందర్శించారు. రోగులు వారి సిబ్బందితో మాట్లాడి 104లో వైద్య సేవలను గురించి చర్చించారు. జిల్లా వైద్య ఆరోగ్యాశాఖాధికారిని డాక్టర్ బాలకృష్ణ నాయక్ తనను కలిసి వారికి వైద్య సేవలకు సంబంధించిన పలు సూచనలు చేశారు.

## కడపలో మహానాడుకు కదలిన పసుపు దళాలు

**శ్రీకాళహస్తి,మే 27 ప్రభాతవార్త** పొరుగున ఉన్న కడపజిల్లాలో మూడు రోజుల పాటు జరిగే మహానాడు పండగకు శ్రీకాళహస్తిలోని పసుపు దళాల సైనికులు కదిలారు. మంగళ వారం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రసంగానికి నాయకులు హాజరయ్యారు. శ్రీకాళహస్తి పట్టణం నుంచి నూతనంగా ఎన్నికైన జి.విజయ కుమార్‌నాయుడు సారథ్యంలో భారీ ఎత్తున బస్సులు, కార్లలో కార్యకర్తలు కదిలారు.పార్టీ కార్యలయం నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసారు. విజయకుమార్ నాయుడు సారథ్యంలో మహిళా కార్యకర్తలు బయలుదేరారు. ఆయనతో పాటు కంఠారమేష్, మహిళామాజీ అధ్యక్షులు బి.రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.



**ఎస్‌సివి నాయుడు సారథ్యంలో . . .** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు సారథ్యంలో పలువురు తొట్టంబేడు నాయకులు మహానాడుకు బయలు దేరారు.మహానాడులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఇలాంటి సంప్రదాయం సంస్కృతి మరే రాజకీయ పార్టీలో లేదన్నారు. ఈ సారి మహానాడు పార్టీ చరిత్రలో తిరుగులేనిదన్నారు. ఆయనటో పాటు మహానాడులో గాలి చలపతి నాయుడు మాజీ ఎంఎల్‌ఏ సత్రవాడ మునిరామయ్య, పేట బాలాజీరెడ్డి,గుమ్మడి దశరథాచ్చారి,హరినాయుడు తదితరులు కలసి ఫోటోలు దిగారు.

## సరోజనమ్మ మృతదేహానికి ఎంపీ గురుమూర్తి నివాళి

కేవీబీ పురం, మే 27 ప్రభాతవార్త:



ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు మాధవిరెడ్డి అత్త మల్లి కార్జున్‌రెడ్డి మాతృమూర్తి బొర్రా సరోజనమ్మ(70)మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎంపీ గురుమూర్తి, సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ పార్టీనేతలతో కార్యకర్తలతో కలసి కేవీబీ పురం మండలంలోని తిమ్మసముద్రంలో చేరుకుని సరోజనమ్మ మృతదేహానికి ఘన నివాళులర్పించి పార్టీ మహిళా అధ్యక్షురాలు మాధవిరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే విధంగా కేవీబీ పురం మండల పార్టీ కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, ఎంపీపీ రాయదుర్గం, మునిలక్ష్మి నందకుమార్, జడ్పీటీసీ మూర్తి మునెమ్మ, వైస్ ఎంపీపీ దేరాల శ్రీనివాసయాదవ్, మండల పార్టీ కమిటీ నేతలు మురలారెడ్డి, గిరిబాబు, అయ్యప్ప, మనీ, జాకీర్, జగదీష్, బాలసుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.

## నేటి నుంచి భీమునిచెరువులో ఎల్లమ్మ తిరునాళ్లు

నారాయణవనం, మే 27 ప్రభాతవార్త :



మండలంలోని భీమునిచెరువు గ్రామంలో వెలసిన గ్రామదేవత శ్రీ ఎల్లమ్మ అమ్మవారి తిరునాళ్లకు ఈనెల 28వ తేది బుధవారం నుంచి జూన్ 1వ తేది వరకు జరగనుంది. ఈ ఉత్స వాల్లో మొదటి రోజు దుధవారం సాయంత్రం ఆలయ శుద్ధి, గణపతిపూజ, పుణ్యావచనం, హోమం, అమ్మవారికి పూజ, కంకణదారణ, రెండవ రోజు 29 గురువారం సాయంత్రం 6నుంచి7 వరకు ప్రత్యేక పూజలు. నవగ్రహ శాంతి పూజలు, సాయంత్రం హోమం, ప్రత్యేక పూజలు, 30వతేది శుక్రవారం ఉదయం 6గంటలకు గెరిగ ఊరేగింపు, 31వ తేది శనివారం ఉదయం 8గంటలకు పాలాభిషేకం, అన్నదానం, జూన్ 1వతేది ఆదివారం ఉదయం భక్తులు ముళ్ల గుచ్చుట, పొంగళ్ల పెట్టడం, సాయంత్రం 6గంటలకు అగ్నిగు ండ ప్రవేశం, రాత్రి 9.30గంటలకు అమ్మవారి గ్రామవీధి ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. తిరునాళ్లతో రెండు రోజుల ముందే అమ్మవారి అర్చీలు, విద్యుత్ తోరణాలు, దీపాలంకరణ చేస్తున్నారు.

## పాలమంగళంలో ఘనంగా సాగుతున్న గంగ జాతర వేడుకలు

నారాయణవనం, మే 27 ప్రభాతవార్త



మండలంలోని పాలమంగళం ఉత్తరుపుకండ్రిగలో రౌద్రూతి అంకమ్మ అమ్మవారు, గంగజాతర వేడుకలు మంగళవారం కూడా ఘనంగా సాగుతున్నది. భక్తులు శరీరానికి ముళ్ళ గుచ్చుకొని భక్తి శ్రద్దలతో మొక్కుబడిని తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విదు యత్ దీపాలంకరణ, అరిటి, మామిడి ఆకులతో ఘనంగా అలంకరించారు.

## మహానాడు కిట్‌ను స్వీకరించిన యువనేత కోనేటి సుమన్‌కుమార్

నారాయణవనం, మే 27 ప్రభాతవార్త :



కడపలో మంగళవారం నుంచి ప్రార ం భమైనా తెలుగుదేశం పార్టీ మహానాడు సభ్యత్య రుసుమును సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనయుడు నారాయణవనం జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్‌కుమార్ చెల్లించి కిట్‌ను స్వీకరించారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్య నమోదు ప్రతనిధులు మహానాడు సభ్యత్వ కిట్‌ని కోనేటి సుమన్‌కుమార్‌కి అందించారు, తిరుపతి పార్లమెంట్ పరిధిలో తొలి సభ ్యత్వం తీసుకున్న వ్యక్తిగా కోనేటి సుమన్‌కుమార్ కావడం గమనార్హం.

## పుత్తూరులో అహిల్యాబాయ్ హోల్కర్ జయంతి

పుత్తూరు రూరల్, మే 27 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు పవిత్రమూర్తి అహిల్యాబాయ్ హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకుని పుత్తూరు మండలంలో హిమజ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు బీజేపీ మహిళా మోర్చా జాతీయకార్యవర్గ సభ్యురాలు ఎం.నిషిధరాజు అహిల్యాబాయ్ హోల్కర్ గురించి అవగాహన కల్పించారు. నిషిధరాజు మాట్లాడుతూ అహిల్యాబాయ్ హోల్కర్ దురదృష్టిగల సుపరి పాలకురాలిగా, ధార్మిక, సేవ సంస్కృతి రక్షణలో వారి సేవలను స్మరిస్తూ దేశం యొక్క సంస్కృతిక చైతన్యం, ఆధ్యాత్మిక పరంపరను పునరుజ్జీవింప చేయడంలో చారిత్రక కృషి సల్పిన పవిత్రమూర్తి అహిల్యాబాయ్ హోల్కర్ 300వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పుత్తూరు మండలం మాజీ అధ్యక్షుడు శ్రీధర్, ఉపాధ్యక్షులు మధు, మహిళా మోర్చా అధ్యక్షురాలు భువనేశ్వరి, సీనియర్ నాయకులు వెంకటరామరాజు, మహిళా మోర్చా నాయకులు వేదవల్లి, హిమజ సంస్థ చైర్మన్ సురేంద్రరాజు, అధ్యాపకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం



**విజయపురం, మే 27 ప్రభాతవార్త:** యోగాతో మానసిక ఆరోగ్యం కలుగుతుందని రిటైర్డ్ ఎంఈవో కైలాసం పేర్కొన్నారు. మంగళవారం విజయపురం మండల పరిషత్ కార్యాలయంలో యోగాపై శిక్షణ ఇచ్చారు. యోగాతో పలు వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. అనంతరం ఎంపీడీవో రాజేంద్ర సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## వ్యక్తిత్వ వికాసం మెరుగు కోసం మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకోండి

– సెట్విన్ సిఈఓ మోహన్ కుమార్

తిరుపతి క్రీడ, మే 27, ప్రభాతవార్త

వ్యక్తిత్వ వికాసం మెరుగు కోసం మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సెట్విన్ సిఈఓ మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు క్రియాశీలకంగా మంచి ఆశయాలతో, అభిరుచులతో దేశ నిర్మాణాలకు, సంఘ అభివృద్ధికి, తమ లక్ష్యసాధనతో అంకితమైన నేటి విద్యార్థి విద్యార్థులు, యువతీ యువకులు మై భారత్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకుని ఉచిత శిక్షణ పొంది వారి నైపుణ్యము, విజ్ఞానమును మెరుగు పరుచుకుని, ఉపయోగించుకుని తమ ఉజ్వల భవిష్యత్ సృష్టించుకోవడానికి భాగస్వామ్యులు అవతారని ఆయన తెలిపారు. నమోదు చేసుకునే యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఇచ్చి మై భారత్ పోర్టల్‌లో భారత ప్రభుత్వంచే సర్టిఫికేట్‌ను పొంది అర్హులు అవుతారన్నారు. నైపుణ్యములతో కూడిన ఆడాప్టబిలిటీ లేదా ఫ్లాక్సిబిలిటీ, ఆనాటికల్ స్కిల్స్, ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్, మెచన్ లర్నింగ్ స్కిల్స్, కోవుడ్ కంప్యూటింగ్ స్కిల్స్, వైటింగ్ స్కిల్స్, అభిరుచులతో కూడిన కోర్సులు అకౌంట్స్, ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్, హెచ్‌ఆర్, కమ్యూనికేషన్, సైబర్ సెక్యూరిటీ, కస్టమర్ సపోర్ట్, హెల్ప్ డిస్క్, డిజిటల్ క్రాప్ సర్వే, ఈవెంట్ మేనేజ్మెంట్, ఐటి మొదలైన వాటిలలో ప్రావిణ్యం, ఆన్‌లైన్ క్లాస్‌లో పాల్గొనుటకు యువజన సర్వీసుల శాఖ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సువర్ణ అవకాశం అని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఇందుకు సంబంధించి వివరాలు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. హెచ్‌టిటిపిఎస్://మైభారత్.జీవోవి.ఇన్/యువ'–రిజిష్టర్ లాగిన్ అయి ఎడమ వైపు పై భాగంలో యూత్ అనే లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకొని ఓపన్ చేసి జిల్లా పేరు నందు వివరాలను నమోదు చేసుకోవాలని, ఆసక్తి కల్గిన కోర్సుల నందు పూర్తి వివరాలతో మీకు అవసరమైన సమాచారం పొంది, ఆన్‌లైన్ ద్వారా శిక్షణ పూర్తి చేసుకుని, సర్టిఫికేట్స్‌ను పొందగలరన్నారు. ఈ కోర్సు పూర్తి చేయుటకు 15 సంవత్సరాలు పైబడిన వారు అందరు అర్హులన్నారు. ఎటువంటి ఫీజు కట్టాల్సిన అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని అసక్తి, అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సెట్విన్ సిఈఓ మోహన్ కుమార్ కోరారు.

## నేడు ఎన్.టి.ఆర్ జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించనున్న ఎస్వీయూ



తిరుపతి విద్య మే 27 ప్రభాతవార్త

మహానటుడు,తెలుగు సాంస్కృతిక దిగ్గజం, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పేద ప్రజల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు జయంతిని (మే,28) పురస్కరించుకుని ప్రతి సంవత్సరం మే 28వ తేదీని రాష్ట్ర ఉత్స వంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. అందువల్ల తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం,ఈ సంస్మరణలో భాగంగా నేడు ఉదయం 11:00 గంటలకు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని సెనేట్ హాల్‌లో ఒక సమావేశాన్ని నిర్వహిస్తుంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాన్ని జరుపుకోవడానికి బోధనా మరియు బోధనేతర సిబ్బంది హాజరు కావాల్సిందిగా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## వ్యాపారాలు కాదు... ప్రజల సంక్షేమ ముఖ్యం... సీఐ జయచంద్ర..

.రేణిగుంట మే 27 ప్రభాతవార్త



వ్యాపారాలు ముఖ్యం కాదని ప్రజల సంక్షేమాన్ని గుర్తించాలని రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర వ్యాపారస్తులను హెచ్చరించారు. తిరుపతి అర్బన్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో అర్బన్ సీఐ జయచంద్రరేణిగుంట పట్టణంలో రోడ్డు పక్కన దుకాణాలు పెట్టుకొని వ్యాపారాలు చేసుకుంటున్నా వ్యాపారస్తులతో అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాపారస్తులు పోలీసులతో సహకరించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సహకరించాలని కోరారు. తప్పనిసరిగా రోడ్డుకు ఒకవైపు మాత్రమే పోలీసులు సూచించిన విధంగా వాహనాల పార్కింగ్ చేయించాలన్నారు. వ్యాపారం కోసం నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు తమ దుకాణాలకు ముందు పార్కింగ్ చేయించకూడదన్నారు. విధిగా ప్రతి దుకాణం ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులతో సహకరించాలన్నారు. ప్రభుత్వ అధికారులకు పోలీసులకు న్యాయబద్ధంగా చట్టబద్ధంగా సహకరించడం ధర్మమన్నారు. ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడడం వల్ల అంబులెన్స్‌కు దారి లేక ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా రేణిగుంట శ్రీవారి ముఖద్వారం కావడం వల్ల రైల్వే స్టేషన్, విమానాశ్రయం లో దిగిన శ్రీవారి భక్తులు మరి ఎంతోమంది ప్రముఖులు రేణిగుంట మీదుగా తిరుమలకు వెళ్తారని వారి ప్రయాణాలు అస్తవ్యస్త పార్కింగ్ వల్ల ఇబ్బందులు కలగకూడదన్నారు.

## సమర్థవంతంగా రేషన్ సరుకుల పంపిణీ

ఎం.డి.యు.వ్యవస్థ రద్దు: డిఎస్‌ఓ శేషాచల రాజు

చంద్రగిరి, మే 27 ప్రభాతవార్త:



రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులను లబ్దిదారులకు సమర్థవంతంగా పంపిణీ చేయడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు డిఎస్‌ఓ శేషాచల రాజు తెలిపారు. మంగళవారం ఆయన రేషన్ షాపులను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎం.డి.యు. వ్యవస్థను రద్దు చేసిన కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్ల వ్యవస్థను పునరుద్ధరించినట్లు తెలిపారు. ప్రస్తుతం డీలర్లు నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడానికి వినియోగిస్తున్న పరికరాలను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ డిటి టి.గంగయ్య, రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చక్రవర్తి రెడ్డి, లోకేశ్వరీ, శ్రీనావతి, గిరి, డీలర్లు పాల్గొన్నారు.

## కడపలో జరిగే మహానాడు సభకు కేవీబీ పురం టీడీపీ నాయకులు

కేవీబీ పురం, మే 27 ప్రభాతవార్త:



కేవీబీ పురం మండలం నుంచి మహానాడుకు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు మంగళవారం తరలి వెళ్లారు. కడపలో జరిగే 43 వసంతాల మహోత్స వ పసుపు పండుగ సంబరాలకు పసుపు దళం నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. కేవీబీ పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామాంజులనాయుడు, తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు కనపర్తి గోపినాథ్‌రెడ్డి, తిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షులు రామచంద్రయ్య, యువత అధ్యక్షులు మునికుమార్ యాదవ్, యూనిట్ ఇన్‌చార్జి మునిశంకర్, మాజీ సర్పంచ్ వెంకటేష్, అవసరం సురేష్‌రెడ్డి, తిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి కేవీబీ పురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బస్సులలో, కార్లలో బయలుదేరి వెళ్లారు.

## పెరిందేశం సభ్యులకు కిట్ల పంపిణీ

కేవీబీ పురం, మే 27 ప్రభాతవార్త:

కేవీబీ పురం మండల అధ్యక్షుడు వి.థామస్ ఆదేశాల ప్రకారం మండలంలోని పెరిందేశం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జె.సిద్దు అధ్యక్షతన గ్రామంలో సుమారు 80 మంది క్రియాశీలక సభ్యులకు కిట్లు పంపిణీ చేశారు. అనంతరం కేవీబీ పురం మండల అధ్యక్షుడు వి.థామస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కేవీబీ పురంలో మండల ప్రధాన కార్యదర్శి కొమ్మ సతీష్, మండల కార్యదర్శులు రాజేష్, విజయ్, పాపయ్య, పెరిందేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు, పెరిందేశం గ్రామ జనసైనికులు రమేష్, వి.రమేష్, బాలాజీ, శ్రీకాంత్, తిరుమల, వంశీ, మహేష్, రాజా, శంకర్, మునిరాజ, తదితర జన సైనికులు పాల్గొన్నారు.

## నా పొలానికి వెళ్ళే దారిని ఆక్రమించారు...న్యాయం చేయండి

***తిరుపతిరూరల్, మే27 ప్రభాతవార్త:*** తరతరాలుగా తన పొలానికి వేళ్ళే దారిని కబ్జా చేసి ఆక్రమించారని, గొల్లపల్లికి చెందిన రైతు వెంకటమునిరెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రగిరి మండలం శానంబట్ల గ్రామ లెక్కదాఖల సర్వేనెంబర్ 115/1లో చింతగుంట వద్ద ఉన్న తన పొలానికి వేళ్ళే 40 అడుగుల దారిని గొల్లపల్లికి చెందిన అతూరు నాదమునిరెడ్డి, మునిరెడ్డిలు ఆక్రమించుకున్నారని వెంకటమునిరెడ్డి వాపోయారు. తమ పూర్వీకుల కాలం నుండి 40 అడుగుల దారి ఉండేదని, వాళ్ళు దారి కబ్జా ఫెన్సింగ్ వేసి, చెట్లను పెట్టారని తెలిపారు. రెవెన్యూ అధికారులు స్పందించి దారిని ఉండేలా చూడాలని వేడుకున్నారు.

# మరిన్ని గ్యాస్ ఏజెన్సీలు ఏర్పాటు చేయాలి...

పాకాల, మే 26, ప్రభాతవార్త

పాకాల మండలంలో మరిన్న నూతన గ్యాస్ ఏజెన్సీల ద్వారా వంట గ్యాస్ సేవలు అందించాలని బిజెపి నాయకులు కొత్తపల్లి వెంకటాద్రి నాయుడు కోరుతున్నారు. పాకాల పట్టణ పరిధి నానాటికి వేగంగా పెరగడమే కాకుండా ఇక్కడ స్థానిక హోటల్స్, పానీపూరి బండి, టీ షాప్, చికెన్ పోకొడా షాపులలో ఇలా ప్రతి చోటా వంట గ్యాస్ వినియోగం విపరీతంగా పెరిగిపోయిన కారణంగా గృహ అవసరాలకు తగిన విధంగా గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడం వలన ప్రతి నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల భవిష్యత్ రైల్వే సిబ్బందికి పాకాల, చుట్టు పక్కల పల్లెల ప్రజల అవసరాల దృష్టిలో ఉంచుకోవటమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ మండలంలో 16200 మంది లబ్ది దారులకి



సంవత్సరానికి మూడు సిలిండర్ల చొప్పున ఇస్తున్నందున ప్రజల గ్యాస్ వాడకం పెరిగింది. ఇప్పటికైనా కేంద్ర పెట్రోలియం సహజ వాయువుల శాఖ అధికారులు వెంటనే స్పందించి పాకాల పట్టణంలో మరో రెండు ప్రభుత్వ నూతన ఏజెన్సీలకు మరియు మరిన్నీ ప్రైవేటు గ్యాస్ ఏజెన్సీలు అనుమతించి ఈ ప్రాంతాల ప్రజలకు హెచ్పి, భారత్, రైలన్స్, లాంటి ప్రైవేట్ గ్యాస్ కంపెనీ సేవలు అందుబాటులోకి తేవాలి అని ప్రజలు అంటున్నారు. రాబోవు రోజులలో ప్రతి ఇంటికి నూతన గ్యాస్ పైప్ లైన్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని పాకాల పట్టణం రోజు రోజుకు విస్తరిస్తున్నడంతో పాటు త్వరలో రైల్వే క్వార్టర్స్ కొత్త నిర్మాణాలు జరిగే అవకాశం రైల్వే డబ్లింగ్ పనులు స్టేషన్ విస్తరణ జరగనుండటంతో ప్రజలు కోరిన వెంటనే అత్యవసరంగా గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయాలంటే మరిన్ని ఏజెన్సీలు పాకాల కేంద్రం గా ఏర్పాటు కావాల్సి ఉంది. పాకాల మండల ప్రజల కోరిక మేరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు చోరవ తీసుకొని మరిన్ని ఏజెన్సీ లను మంజూరు చేయాలని ప్రజలు, వెంకటాద్రి నాయుడు కోరుతున్నారు.

## వైకాపాకు పూర్వ వైభవం తీసుకురావటానికి కృషి చేస్తా

–శ్రీనివాసపురం వైకాపా అధ్యక్షుడు సురేష్‌రెడ్డి



తిరుపతిరూరల్, మే27 ప్రభాతవార్త:

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావటానికి శాయశక్తుల కృషి చేస్తానని శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ వైకాపా అధ్యక్షుడు సురేష్ రెడ్డి స్పష్టం చేసారు. తిరుపతిరూరల్ మండల రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనే సురేష్‌రెడ్డి ఎంపికపై పలువురు హర్షం వెల్లబుచ్చారు. పార్టీ ఆదేశాలను తుచతప్పకుండా ఆచరించి, క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పంచాయతీలోని వైకాపా నాయకులను, కార్యకర్తలను ఏకం చేసి, అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను పోరాటం చేస్తామని తెలిపారు. తనను శ్రీనివాసపురం వైకాపా అధ్యక్షుడుగా ఎంపిక చేసినందుకు మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, యువనాయకులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో సురేష్‌రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన శ్రేయోభిలాస్సులు ఆకాంక్షించారు.

## ప్లాస్టిక్ బ్యాగులు వినియోగిస్తే చర్యలు : కమిషనర్



వెంకటగిరి, మే 27 ప్రభాతవార్త : దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. పట్టణంలోనే పోలేరమ్మ గుడి ప్రాంతంలో దుకాణాల్లో సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. 250 కిలోల ప్లాస్టిక్ బ్యాగులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగులు వినియోగించరాదని సూచించారు. ప్లాస్టిక్ బ్యాగులు వినియోగించే దుకాణదారులతో 20,000రూపాయలు వరకు జరిమాన విధిస్తామని హెచ్చరించారు. పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని తెలిపారు. వీధుల్లో చెత్తాచెదారం వేయరాదని సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

# గూడూరు డివిజన్

## ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం

వాకాడు, మే 27 ప్రభాతవార్త : మండల ప్రజా పరిషత్ కార్యాలయం పరిధిలో ఉన్న స్త్రీ శక్తి భవనం నందు మొదటి రోజు యోగాంధ్ర కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్త్రీ శక్తి భవనంలో ట్రైనింగ్ తీసుకున్నటువంటి మాస్టర్ ట్రైనర్ ఆధ్వర్యంలో యోగ క్లాసులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశ్శించి ఎంపిడీవో సి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ ఆరోగ్యకరమైన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని వారి జీవితంలో వెలుగులు నిప్పుకోవాలని మండల ప్రజానీకానికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిబ్బంది ప్రజలు హాజరై ఎంతో ఉత్సాహంగా యోగాసనాలు వేయడం జరిగింది.

## యోగాతో ఒత్తిడి నుంచి ఉపశమనం



కోట,మే 27 ప్రభాతవార్త : యోగాను రోజు వారీ జీవితంలో భాగంగా చేసుకోవాలని ఎంపిడివో దిలీప్ కుమార్ అన్నారు.మంగళవారం స్దానిక ఎంఆర్‌సి భవనంలో సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాటాల్డఉతూ నిత్యం ఒత్తిడిలో ఉండే సిబ్బందికి యోగాసనాలతో ఉపశమనం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను క్రమం తప్పకుండా చేయాలని, ప్రతి రోజూ చేస్తే మంచి ఫలితాలు ఉంటయన్నారు.జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యోగాంధ్ర రిజస్ట్రేషన్లు వేగవంతం చేయాలని కోరారు. సిద్దవరం, చిట్టేడు, చెందోడు,కోట, క్లస్టర్లల్లో శిక్షణ తరగతులు జరుగుతు న్నాయన్నారు. ఈ సమీక్షలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## యోగాతో శిక్షణ ఆరోగ్యానికి రక్ష



పెళ్లకూరు మే 27 ప్రభాతవార్త : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మంగళవారం ఉదయం ఎంఈఓ మించల శంకరయ్య ఆధ్వర్యంలో యోగాంధ్ర శిక్షణా కార్యక్రమంను ప్రారంభించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని ఐదు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తాల్వాయిపాడు పిడి అరుణ్ కుమార్ యోగాసనాలు వల్ల కలిగే లాభాలును వివరిస్తూ అందరితో యోగాసనాలు వేయించి చూపించాడు. ప్రతిరోజు ఒక గంట సేపు ఈ యోగాసనాలు వేయడం ద్వారా శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని తెలిపారు. ఎంఈఓ మించల.శంకరయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి యోగాంధ్రా యాప్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఈ ఐదు రోజులు పాటు శిక్షణ తరగతులకు హాజరుకావాలని కోరారు ప్రతిరోజు ఈ యోగాసనాలు చేయడం ద్వారా అనేక రకాల అనారోగ్య సమస్యల నుండి బయట పడవచ్చు అని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సెక్రటరీ రమాప్రభ తో పాటు ఆశా వర్కర్లు అంగన్వాడీ, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## బండి బడ...గుండె దడ



కోట,మే 27 ప్రభాతవార్త: దబ దబ శబ్దం చేస్తూ పక్క నుంచి బైక్ దూసుకెళ్తుతుంటే మిగతా వారిలో దడ పుడుతోంది. ఆబండి నుంచి దట్టంగా వస్తున్న పొగ వెనుక వస్తున్న వాహనదారుల ఊపరి సలపనివ్వడం లేదు. మోటరు వాహనాల చట్టం ప్రకారం.. ద్విచక్ర వాహనం శబ్ద పరిమితి 80 డెసిబెల్స్‌కు మించకూడదు. ఈ శబ్దం 90 డెసిబెల్స్‌కు మించి ఉటుందని నిపుణులు చెబుతున్నారు. వాహన కంపెనీ సైలెన్సర్ల ఆకృతి మార్చడం నిషేదం. కొందరు వాహనదారులు వీటిని అమర్చుతున్నారు. ఇలా చేయడం మోటారు వాహన చట్టం ప్రకారం నిషేధం. అధిక శబ్దం ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యహరిస్తున్న వాహనదారులకు పోలీసులు అవగాహన కల్పించాల్సి ఉంది.కాలుష్యంతో వినికిడి, ఇతర ఆరోగ్య సమస్యలు ,మానసిక ఆందోళనలు తలెత్తే ప్రమాదం ఉంది.గుండె జబ్బు ఉన్న వారు ఇలాంటి శబ్దం ఒక్క సారిగా వచ్చినప్పుడు విని ఆందోళన చెందుతున్నారు. రోడ్డు మీద పక్క నుంచి బారీ శబ్దంతో దూసుకెళ్తుంటే ఇతర వాహనదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుట్లుంది. మరి కొందరు ఉలిక్కపడి తొట్రపాటుకు గురయ్యే ప్రమాదముంది. పోలీసులు ఇలాంటి వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆసనం.. ఆరోగ్యం



కోట,మే 27 ప్రభాతవార్త : నిత్యం యోగా సాదన చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని జయించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండవచ్చని యోగా ప్రతి ఒక్కరి దిన చర్యలో భాగం కావాలని మాస్టర్ ట్రైనీలు అన్నారు. మండలంలోని సిద్దవరం, చెందోడు, కోట, చిట్టేడు గ్రామాల్లో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం యోగా అభ్యసన ప్రక్రియ ప్రారంభమైంది. పలువురు ఉత్సాహ ంగా పాల్గొని యోగా మాస్టార్లు దిశానిర్దేశంలో వివిధ ఆసనాలు వేశారు.ఆరోగ్య సంరక్షణలో యోగా ఎంతో దోహదపడుతుందన్నారు.ప్రతి రోజు యోగా చేద్దాం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ని నిర్మిద్దాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కిరణ్‌కుమార్, రాజేశేఖర్ , రియాజ్జున్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహానాడుకు పెళ్లకూరు టిడిపి శ్రేణులు



పెళ్లకూరు, మే 27 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు చేతుల మీదుగా తెలుగుజాతి ఐక్యతకు నిదర్శనంగా నిలిచే పసుపు పండగ మహానాడుకు పెళ్లకూరు మండలం నుంచి సుమారు 20 వాహనాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బయలు దేరారు. మండల కేంద్రమైన పెళ్లకూరు నుంచి నాయకులు కార్యకర్తలు ఆనందోత్సాహాలతో పసుపు జెండాలు చేతబట్టి జై ఎన్టీఆర్ జై చంద్రబాబు జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరారు. మహానాడుకు బయలుదేరినఈ ర్యాలీలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీ కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి దేవారెడ్డి నాగేందర్‌రెడ్డి ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కందమూడి శివకుమార్ టిడిపి సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు శిరసునం బేటి చైతన్య కృష్ణారెడ్డి మల్లికార్జున్‌రెడ్డి,రాకేష్‌రెడ్డి కొచ్చర్ల వెంకటరమణ నాయుడు (కె.వినాయుడు) మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు

## ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి : డిఎస్‌పి



కోట,మే 27 ప్రభాతవార్త : పోలీసులు ప్రజలతో స్నెహపూర్వకంగా మెలగాలని గూడూరు డిఎస్‌పి, గీతాకూమారి అన్నారు. ఆమె మంగళవారం రాత్రి కోట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసులు ఫ్రెండ్లీ పోలీస్ విధానంను అలవర్చు కోవాలన్నారు. పోలీసుల పట్ల బాధితులు ఏంతో నమ్మకంగా వస్తారని వారి పట్ల ఏంతో ఒర్పుతో వ్యహరించాలని సూచించారు. అనంతరం పెండింగ్ కేసుల రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట వాకాడు సిఐ. హెస్సేన్‌బాష, కోట ఎస్.ఐ పవన్‌కుమార్‌లు ఉన్నారు.

## ఆరోగ్యం కోసం యోగా చేయాలి : ఎంపీడీవో



బాలాయపల్లి, మే 27 ప్రభాతవార్త: ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. బాలాయపల్లి, జయంపు ఉన్నత పాఠశాలలో సచివాలయాల్లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆరు గుర్రం కోసం ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేయాలని సూచించారు. ఈనెల 31వ తేదీ వరకు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంకా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది.

## నీటి సమస్యను పరిష్కరించిన తహశీల్దార్



వాకాడు, మే 27 ప్రభాతవార్త : వల్లమేడు గ్రామస్తులు తాగునీటి సమస్య కోసం వారు పెట్టిన అర్జీపై స్పందించుతూ ఎంపీడీవో వాకాడు, తహసీల్దార్ వారి సిబ్బందితో, యుపిఆర్‌డి, పంచాయతీ సెక్రెటరీ తో కలిసి పూడిరాయి దరువు నందు వాటర్ బోర్ పాయింట్ నూతనంగా వేసే బోర్ పాయింట్ నందు స్వయంగా పరిశీలించి ఇకపై ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## మహానాడుకు...పేట తెదేపా నాయకులు



నాయుడుపేట, మే 27 ప్రభాతవార్త : కడపలో మంగళవారం తెలుగుదేశంపార్టీ నిర్వహిస్తున్న మహానాడులో పాల్గొనేందుకు సూళ్ళూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నాయుడుపేటకు చెందిన పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్ళారు. అనంతరం మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం మహానాడుకు వెళ్ళేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను జెండ ఊపి ప్రారంబించారు. ఈకార్యక్రమంలో మాజీ ఏఎమ్‌సి చేర్మేన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, నాయుడుపేట మండలపార్టీ అధ్యక్షుడు సన్నారెడ్డి చంద్రారెడ్డి,సంచి కృష్ణయ్య, విజయకుమార్ నాయుడు, వేమసాని శ్రీనివాసులు నాయుడు, పలువురు తెదేపా నాయకులు,కార్యకర్తలు తరలివెళ్ళారు.

## శ్రీవీరాంజనేయస్వామి ఆలయ మహాకుంభాభిషేకం

కాణిపాకం, మే 27 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానం జీర్ణోద్దారణ, అష్టబంధనం, మహాసంప్రోక్షణ(మహా కుంభాభిషేకం) కార్యక్రమం పూజలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సుమారు 1.10 కోట్లు రూపాయల వ్యయ అంచనాలో దాత అమెరికాకు చెందిన ప్రవాసాంధ్రుడు మల్లవరపు అనిల్ రాతి కట్టడంతో నూతన శ్రీవీరాంజనేయ స్వామి ఆలయాన్ని పునర్నిర్మించారు. ఈఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తికావడంతో ఈనెల 30న మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఈమేరకు కుంభాభిషేకం పూజలు మంగళవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ ఆధ్వర ర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు చర్యలు

**-ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమరావు**



కుప్పం, మే 27 ప్రభాతవార్త : ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల చెల్లింపుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన కుప్పం ఆర్టీసీ డిపోను కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఇడిలు చెంగల్‌రెడ్డి, అప్పల రాజుతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కెఎంపిఎల్ సాధనకు ఆర్టీసీ ఉద్యోగులు కృషి చేయాలన్నారు. సంస్థలో నిబద్ధతతో పనిచేసిన ఉద్యోగుల్ని అభినందించి సత్కరించడం మంచి సంప్రదాయమన్నారు. ఆర్టీసీలో ఉద్యోగులు ప్రయాణీకులతో మర్యాదపూర్వకంగా మెలగడంతో పాటు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని సూచించారు. సంస్థను లాభాల బాట పట్టించేందుకు ఉద్యోగులు కృషి చేయాలన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో త్వరలోనే కుప్పం డిపోలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడతామని పేర్కొన్నారు. త్వరలోనే కుప్పం ఆర్టీసీ డిపోను మోడ్రన్ డిపోగా నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ గోపీనాథ్, ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు పాల్గొన్నారు.అనంతరం ఎండి ద్వారకా తిరుమలరావు డిపో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. డిపో ఆవరణలో మొక్కలు నాటారు.

## మహానాడులో ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల



చిత్తూరు, మే 27 ప్రభాతవార్త: కడపలో మంగళవారం ప్రారంభమైన తెలుగుదేశం రాష్ట్ర మహానాడులో మొదటి రోజు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిలు సందడి చేశారు. కడపలో మంగళవారం నుండి మూడు రోజుల పాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం నిర్వహిస్తోంది. చిత్తూరు జిల్లా నుండి మహానాడుకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఇప్పటికే ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడులు పిలుపునిచ్చారు. చిత్తూరు నుండి మహానాడుకు జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు సిఆర్ రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ షణ్ముగం, జిల్లా తెలుగుదేశం నాయకులు చంద్రప్రకాష్, కాజూరు బాలాజీలతో పాటు పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు.

## వాయులింగేశ్వరుని దర్శించుకున్న దిల్‌రాజ్



శ్రీకాళహస్తి,మే 27 ప్రభాతవార్త : దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సేవలో మంగళవారం దిల్‌రాజ్ దంపతులు పాల్గొన్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణగోపురం వద్ద ఆలయ ప్రోటోకాల్ ఎఇఒ సతీష్‌మాలిక్ స్వాగతం పలికారు. దర్శనం ఏర్పాట్లును టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## -వార్త ప్రభావం

## వెరిటాస్‌కు పంచాయతీ నోటీసులు

**-చుట్టుగుంట పరిరక్షణకు చర్యలు**




రామచంద్రాపురం, మే 27 ప్రభాతవార్త: వెరిటాస్ సైనిక స్కూల్ యాజమాన్యానికి సి.రామాపురం పంచాయతీ కార్యదర్శి రజిని మంగళవారం నోటీసులు అందజేశారు. వెరిటాస్ యాజమాన్యం తమ పాఠశాల నుండి విడుద లయ్యే మురుగునీటిని చుట్టుగుంటకు మళ్లించడంపై వార్త దినపత్రికలో వెరిటాస్ కాలుష్య శరాఘాతం చుట్టుగుంట విలవిల పేరిట ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి స్పందించారు. చుట్టుగుంటలోనికి వెరిటాస్ నుండి మురుగునీటిని మళ్ళిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు రోజుల లోపు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. చుట్టుగుంట పరిరక్షణకు పంచాయతీ చర్యలు తీసుకుంటుందని ఆమె వెళ్ళడించారు. వెరిటాస్‌కు పంచాయతీ కార్యదర్శి నోటీసులు అందజేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్త కథనంతోనైనా అధికారులలో కదలిక రావడం శుభపరిణామమంటూ కృతజ్ఞతలు తెలిపారు.

## తాతయ్యగుంట గంగమ్మకు ... కళాకారుల నీరాజనం





తిరుపతి(రవాణ),మే 27ప్రభాతవార్త : తిరుపతిగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు జాతర రెండవవారంలో భాగంగా మంగళవారం రాయలసీమ రంగస్థలి కళాకారులు వేషధారణలతో మొక్కులు తీర్చుకున్నారు.జాతర తరువాత వరుసగా వచ్చే ఐదు మంగళవారాల్లో రెండోమంగళవారం రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు వివిధ రకాల సాంప్రదాయ వేషధారణలతో గంధం వేషాలతో జేజేలు పలుకుతూ మంగళ వాయిద్యాల నడుమ గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ఇక్కడ అమ్మవారికి కళానీరాజనం సమర్పించారు. కళాకారులు మోహన్‌రెడ్డి వేంకటేశ్వరస్వామిగా, అష్టలక్ష్ములుగా ఎన్. శ్రీలక్ష్మి, డి.రమ, డి.లలిత, పి.నాగశ్రీ, ఉమాదేవి, శ్రీవాణి, పార్వతి, సరళదేవత కలసి గంగమ్మకు పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. గంగమ్మతల్లి దీవెనలతో ప్రజలందరూ సంతోషంగా , చల్లంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం ఆనందంగా ఉండాలని వేడుకున్నారు. ఈ పూజల్లో కళాకారులు మురళీకృష్ణ, వెంకటాచార్యులు, వినోద్‌కుమార్, గురుతేజా, రమణారెడ్డి, కృష్ణయ్య, పొన్నాలజేజిరెడ్డి, తొండమనాటిసుబ్రమణ్యంరెడ్డి, నాగేశ్వరరావు, సాయిదత్త పాల్గొన్నారు.

## వెంకన్న దర్శనానికి తప్పని నిరీక్షణ



తిరుమల,మే 27ప్రభాతవార్తప్రతినిధి: వేసవిసెలవులతో తిరుమల భక్తజన సంద్రంగా మారింది. కొనసాగుతున్న రద్దీతో సర్వదర్శనానికి 18గంటలు సమయం నిరీక్షణ తప్పడంలేదు.భక్తులకు క్యూలైన్లలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు.

## మహానాడు పండుగ యావత్ తెలుగుజాతికి గర్వకారణం

**-రాష్ట్రకార్యదర్శి పుష్పావతి యాదవ్**



తిరుపతి,మే 27ప్రభాతవార్త: తెలుగుజాతి గర్వించేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన మహానాడు పండుగ తెలుగుజాతికి గర్వకారణ మని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వి.పుష్పావతియాదవ్ కొని యాడారు. కడప నగరంలో మహానాడు ఇంతపెద్దఎత్తున విజయ వంతంగా కొనసాగడంలో ప్రతి కార్యకర్త, నేతల కృషితో అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిలో ముందుకుపోతోందని, ప్రజలు కూడా ఆనందం వ్యక్తంచేస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం, ఆర్థికంగా ఎదుగుదలకు సిఎం చంద్రబాబు నిరంతరం కృషిచేస్తున్నారని పుష్పావతియాదవ్ పేర్కొన్నారు. ఇంతపెద్దసంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నేతలు, ప్రజలు తరలిరావడం చూస్తుంటే మరో 20 ఏళ్ళు టిడిపి అధికారంలో ఉండటం ఖాయమని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కడపలో జరిగిన మహానాడులో మంగళవారం ఉదయం పుష్పావతియాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, అనుచరులు దంపూరి భాస్కర్‌యాదవ్, కెవిరమణ, ప్రకాశ్, యశోధ, వైష్ణవి, నారాయణ, విశ్వనాథ్ హాజరయ్యారు. మూడురోజులు సొంతింటి పండుగలో వీరివంతు సేవలందిస్తున్నారు.

## ఇసుక, మద్యం అక్రమ రవాణాపై... నిఘా పెట్టండి : ఎస్పీ



రేణిగుంట మే 27 ప్రభాతవార్త : ఇసుక, మద్యం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీసులు తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు. తిరుపతి ఎస్పీ మంగళవారం రాత్రి రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్పీనీ పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోటోకాల్తో ఆహ్వానించారు. ఎస్పీ గాజులమండ్యం పోలీస్ స్టేషన్, రూరల్ సర్కిల్ స్టేషన్ పరిధికి చెందిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రూరల్ పరిధిలోని సీఐ, ఎస్సైలు తమ సిబ్బందితో పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నిరంతరం పర్యటించి ప్రజలతో మమేకమై ప్రజలకు పోలీసుల పట్ల స్నేహపూర్వక సంబంధాలు మెరుగుపడేలా ప్రవర్తించాలన్నారు. ఉన్నతాధికారులు ఆదేశించిన విధంగా మెమోలు, సిడి ఫైల్స్ పెండింగ్ లేకుండా అప్డేట్ (నవీకరణ) చేసి పొందు పరసాలన్నారు. ప్రాపర్టీ కేసుల్లో పాత నేరస్తులను విచారించి ఆ రిపోర్టును ఎప్పటికప్పుడు సమీక్షించాల న్నారు. జైలు నుండి విడుదలై వచ్చిన ప్రాపర్టీ కేసుల్లో నిందితులను తరచు విచారించాలన్నారు. అలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరక్కుండా ప్రమాదాలు జరిగే కూడళ్ల వద్ద పోలీసులను ఏర్పాటు చేయాల న్నారు. ఇసుక మద్యం మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలన్నారు. విధి నిర్వహణ బాధ్యతగా నిర్వర్తిస్తూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి నేరాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసరావు, రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి, గాజులమండ్యం ఎస్సై సుధాకర్ స్టేషన్ రైటర్ సారధి నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాడిపేట విలేజ్ హెల్త్ క్లినిక్ తనిఖీ



తిరుపతి రూరల్, మే 27 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా దామినేడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాడిపేట విలేజ్ హెల్త్ క్లినిక్‌ను స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్‌కుమార్, డీఎం హెచ్‌వో డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి క్లినిక్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు జనని మిత్ర యాప్ గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీల ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి, వారి పర్యవేక్షణకుఈ యాప్ ఎంతో ఉపయోగపడు తుందన్నారు. అంతే కాకుండా స్త్రీల సమస్యలను ముందుగానే తెలుసుకుని పరిష్కరించ వచ్చునన్నారు. ఈయాప్‌ను గర్భిణీలు ప్రతి ఒక్కరు డౌన్‌లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఎమ్‌వో డాక్టర్ శ్రీనివాసరావ్, డెప్యూటీ డీఎమ్ హెచ్‌వో డాక్టర్ మురళీ కృష్ణ, డీఐవో ఇంచార్జి డాక్టర్ చత్ర ప్రకాష్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఉదయశ్రీ, ఎస్‌వో నాగేంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుతో యువతలో నూతనోత్సాహం : సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి,మే 27 ప్రభాతవార్త : మహానాడు నిర్వహణ యువతలో నూతనో త్సహాన్ని నింపిందని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కడపజిల్లాలో ప్రారంభమైన మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగం అన్ని వర్గాలను వారిని అకట్టుకుందన్నారు. చేసేదే చెబుతాం, చెప్పింది చేస్తామనటానికి బ్రాండ్ చంద్రబాబునాయుడు అని నిరూపించుకున్నారన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ నుంచి కూడా కార్యకర్తలు వచ్చారని, పార్టీ పట్ల నమ్మకానికి నిదర్శనం అన్నారు.ఏడాది పాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ఎన్ని ఆర్థిక కష్టాలున్నా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. శ్రీకాళహస్తి నుంచి వెళ్ళిన కార్యకర్తలతో ఎంఎల్‌ఏ మమేకమై పాల్గొన్నారు. శ్రీకాళహస్తి నుంచి ప్రత్యేక బస్సుల్లో మహానాడుకు వెళ్లిన వారిని పలకరిస్తూ వారికి సదుపాయాలు కల్పించారు. నియోజకవర్గంలోని మండల నాయకులు తమ పరిధిలో కార్యకర్తలను మహానాడుకు తీసుకురావటం రాబోవు రోజుల్లో పార్టీకి తిరుగులేదని నిరూపించారన్నారు.

## పూజలు చేయించుకున్న కీరవాణి



శ్రీకాళహస్తి,మే 27 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయం మంగళవారం మధ్యాహ్నం వరకు అమావాస్య ఘడియలు ఉండటంతో అతిథుల తాకిడి పెరిగింది. ఈనేపథ్యంలో మంగళవారం సినీ సంగీత దర్శకులు,రచయిత, గాయకులు, నటులు కీరవాణి కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రోటోకాల్ మేరకు ఆలయ పిఆర్‌ఓ రవి వారికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు. తరువాత వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వచనాలు అందించిన పిఆర్‌ఓ రవి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.కాగా కర్నాటక రాష్ట్ర హైకోర్టు జడ్జిఈ.ఎస్.ఇంద్రేష్ కుటుంబసభ్యులతో హాజరయ్యారు. వారికి జ్యూడిషియల్ ప్రోటోకాల్ ఆఫీసర్ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల దర్శనం తరువాత తీర్థ ప్రసాదాలు అందించారు.